# క్రై కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01    సంచిక : 63    ప్రకాశం, మంగళవారం 02- 12 - 2025    పేజిలు : 4    వెల. 2 /-







## పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సీనియర్ అడ్వకేట్, యూనిట్ ఇంచార్జ్ పెగడ శ్రీనివాసులు



**వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**మండలంలోని అంక భూపాలపురంలో సామాజిక పింఛనుల పంపిణీ కార్యక్రమానికి సీనియర్ అడ్వకేట్ పెగడ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో నెట్టబడింది ప్రజల విశ్వాసం పొందిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ రాష్ట్రాన్ని ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధిని చేయగలిగిన ఏకైక ముఖ్యమంత్రిచంద్రబాబుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెస్సార్ వర్ధంతి వేడుకలు



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**స్వర్గీయ ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా ఒంగోలు రాంనగర్ 2 వ లైనులోని మాగుంట కార్యాలయంలో సుబ్బరామరెడ్డి చిత్ర పటానికి పుష్పమాలంకరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , యువనాయకులు మాగుంట రాఘవ రెడ్డి , యువనాయకులు మాగుంట నిఖిల్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి , పలువురు నాయకులు, మాగుంట అభిమానులు పాల్గొన్నారు.

---



**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....** గత నాలుగు రోజులు క్రితం పామూరు ప్రాంతానికి చెందిన నిరుపేద రిక్షా పుల్లర్ భార్య అనారోగ్యంతో రిమ్స్ హాస్పటల్లో చేరడం జరిగినది వైద్య సేవలు పొందుతూ మరణించడం జరిగినది ఆమెకు రెండు సంవత్సరాల పాప, ఏడు సంవత్సరాల బాబు ఉన్నారు ఆమె పార్థివ దేహానికి దహన సంస్కారాలు చేయుట కొరకు భర్త దగ్గర ఆర్థిక స్తోమత లేక గత నాలుగు రోజులుగా ఆ బిడ్డలు ఇద్దరును దగ్గర పెట్టుకుని కన్నీటితో మార్చురీ వద్ద వారి దయనీయ పరిస్థితిని వివిధ సోషల్ మీడియాలో ప్రింట్ మీడియాలో ప్రచురణ కాగా మీరు దయనీయ పరిస్థితిని తెలుసుకున్న హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి వి సాగర్ వెంటనే స్పందించి ఈ విషయాన్ని జిల్లా బాలల సంరక్షణ అధికారి పి దినేష్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన దినేష్ కుమార్ ఒంగోలు రిమ్స్ మార్చురీ వద్దకు చేరుకునివద్దకు చేరుకునిమార్చురీ వారి వివరాలు మొత్తం స్వీకరించి తన సొంత నిధులతో దినేష్ కుమార్ చనిపోయిన ఆ మహిళ యొక్క పార్థివ దేహాన్ని కొత్తపట్నంలోని ముస్లిమ్స్ బరియల్ గ్రౌండ్లో ఆమె పార్టీ ఆమె పార్థివ దేహానికి భర్త పిల్లల స్థానికుల సహకారంతో భూస్థాపితం చేయటం జరిగినది తదనంతరం రెండు సంవత్సరాల పాపను, శిశు గృహాలు ఏడు సంవత్సరాల బాబును ఒంగోలు బొమ్మరిల్లు జిల్లా బాలల సంక్షేమ కమిటీ ముందు ప్రవేశపెట్టి తండ్రి అంగీకారంతో వారికి ఆశ్రయం కలిగించడం జరిగినది...

## జోరు వానను లెక్కచేయని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి కంచర్ల మల్లికార్జునరావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**బోగోలు మండలంలోని మంగమూరు లో ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నూతన పెన్షన్ పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. జోరు వానను సైతం లెక్కచేయకుండా వర్షంలోనే నడుస్తూ ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు.అనంతరం వారి సమస్యలను తమ ఇంటి వద్దకే వెళ్లి ఆయన అడిగి తెలుసుకున్నారు. గిరిజన కుటుంబాలకు కొంతమందికి కాలనీ బిల్లులు రాకపోవడంతో వారు ఆయన కు ఫిర్యాదు చేయడంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించి హౌసింగ్ ఏఈ కి ఫోన్ చేసి తక్షణమే ఆ గృహాలను చూసి వాటికి బిల్లు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జోరు వానను సైతం లెక్కచేయకుండా టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....**
శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటి కరణకు నిరసనగ వై ఎస్ ఆర్ సి పి మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ అన్న రాంబాబు , ఆదేశాలమేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిన 17వ బ్లాక్ వై ఎస్ ఆర్ సి పి నాయకులు కార్యకర్తలు 1000సంతకాలు సేకరించి గిద్దలూరు మాజీ శాసన సభ్యులు మార్కాపురం ఇంచార్జి శ్రీ అన్న రాంబాబు, కి మరియు పట్టణ అధ్యక్షులు షేక్ సలీం ,కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17వ బ్లాక్ ఇన్చార్జి షేక్ కరీముల్లా , వార్డు అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు . షేక్ ఇమ్రాన్, పటాన్ సల్మాన్ ఖాన్, సోషల్ మీడియా షేక్ కరీముల్లా,మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది...

## 14 మండలాలపై దిత్వా తుఫాన్ ప్రభావం



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....**ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదివారం మండల స్థాయి అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్, దిత్వా తుఫాను ప్రభావం జిల్లాలోని 14 మండలాలు, 168 గ్రామాల్లో ఉండే అవకాశం ఉందని తెలిపారు. తుఫాను హెచ్చరిక నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని చెరువుల వద్ద క్షేత్రస్థాయి సిబ్బంది పరిస్థితిని నిరంతరం గమనించాలని సూచించారు.....

## డిసెంబర్ ఒకటి అంతర్జాతీయ ఎయిడ్స్ దినం




**క్రైమ్ కౌంటర్ న్యూస్....**డిసెంబర్ ఒకటి అంతర్జాతీయ ఎయిడ్స్ దినం పురస్కరించుకుని సోమవారం బాపట్లలో జరిగిన కార్యక్రమంలో బాపట్ల జిల్లాలో హహెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన కొరకు మరియు హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వారికి పోషకాహారం అందించడంలో ఆగస్టు 12 నుండి నవంబర్ 30 వరకు జరిగిన ఇంటెన్స్ ఫైడ్ ఐఇసి హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన నియంత్రణ అవగాహన కార్యక్రమాలను జిల్లాలో క్షేత్రస్థాయి వరకు అన్ని వర్గాలకు ప్రజలకు చేరువే విధంగా సుమారు 25వేల మందికి విద్యార్థులకు ప్రభుత్వ సంస్థ ప్రతినిధులకు రెవెన్యూ కు పోలీసుకు ఇంటింటికి కరపత్రాలు దగ్గర సమావేశాల ద్వారా అత్యధిక కార్యక్రమాలు సుమారుగా 100 రోజుల్లో 150 కార్యక్రమాలు నిర్వహించినందుకు విశేష కృషిచేసిన మేదరమెట్ల హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ కు బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె విజయ, బాపట్ల జిల్లా లెప్రసీ టి బి మరియు ఎయిడ్స్ కంట్రోల్ అధికారి డాక్టర్ వి సోమల నాయక్ ఉత్తమ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ కు గా ప్రశంసా పత్రం మెమొంటోతో సత్కరించటం...

## శ్రీ నాగూరు మీరా స్వాముల గంధమహోత్సవం కార్యక్రమం

### ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కావలి కంచర్ల



**మల్లికార్జునరావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**పట్టణంలోని జెండా చెట్టు వద్ద శ్రీ శ్రీ శ్రీ నాగూర్ మీరా స్వాముల గంధమహోత్సవం ఆదివారం రాత్రి భక్తిపూర్వకంగా, ఘనంగా నిర్వహించబడింది. జోరు వర్షం పడుతున్న ప్రాంతమంతా పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. వేలాది మంది హిందూ%-%ముస్లిం భక్తులు, కుటుంబాలతో కలిసి మహోత్సవానికి హాజరై కార్యక్రమానికి ప్రత్యేక చైతన్యాన్ని తీసుకొచ్చారు.కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్యేని దర్గా ప్రెసిడెంట్ ముస్తఫా, కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. పూల హారాలు అందజేసి, సంప్రదాయ పద్ధతిలో పూర్ణసత్కారం చేశారు.దర్గాలో ముస్లిం పెద్దలతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక దువా నిర్వహించి, కావలి నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.జోరు వర్షం పడుతున్నప్పటికీ స్వామి వారి ఆశీస్సుల కోసం వచ్చినట్లు పేర్కొన్న ఎమ్మెల్యే,ముస్లిం సోదర సోదరీమణులపై తనకు ఉన్న అనుబంధాన్ని మరొసారి వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ“కావలి నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని నాగూరు మీరా స్వామివారిని ప్రార్థిస్తున్నాను.ముస్లిం సోదర సోదరీమణులకు ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటాను. దర్గా అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను.”అని హామీ ఇచ్చారు.జెండా చెట్టు పరిసరాలు పూర్తిగా పండగ వాతావరణంలో మెరిశాయి. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, ముస్లిం సోదర సోదరీమణులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....** వచ్చిన భార్య అంత్యక్రియలకు డబ్బులు లేవు అనే వార్తను చూసిన హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ స్పందించి వెంటనే ఈ విషయాన్ని జిల్లా బాలల సంరక్షణ అధికారి పి దినేష్ కుమార్ దృష్టికి తీసుకుని వెళ్ళగా వెంటనే స్పందించిన దినేష్ కుమార్ రిమ్స్ హాస్పటల్ మార్చురి వద్దకు చేరుకుని భార్య పార్టీవ దేహాన్ని దహనసంస్కారాలు చేయుటకు డబ్బుల్లేక నిస్సహాయ స్థితిలో యోహాన్ తో కలిసి వివరాలు సేకరించి వెంటనే యోహాన్ భార్య పార్థివ దేహాన్ని కొత్తపట్నం రోడ్ లోని ముస్లిమ్స్ సమాధుల ప్రాంగణంలో భూస్థాపితం చేయడం జరిగినది తదనతో తన వద్ద ఉన్న రెండు సంవత్సరాల పాపను, శిశు గృహాలు, ఏడు సంవత్సరాల బాబును ఒంగోలు బొమ్మరిల్లు హెూమ్ లో జిల్లా బాలల సంక్షేమ కమిటీ వారి ఆదేశాల మేరకు చేర్పించడం జరిగింది..

## ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో.. బొల్లా నరసింహా చౌదరి, అంచూరి వెంకట్ రెడ్డి





**పామూరు, డిసెంబర్ 1, క్రైం కౌంటర్** ప్రతి నెల ఒకటవ తేదీ ఉదయాన్నే అవ్వ తాతల ముఖాలలో సంతోషం చూడటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తుందని పామూరు మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహ చౌదరి, మండల ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి అన్నారు. డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో ప్రతినెల ఎన్టీఆర్ పెన్షన్లను టిడిపి శ్రేణులు పండగల చేస్తున్నారు. కార్యక్రమం లో మాలపాటి వెంకటేశ్వర్ రెడ్డి, టౌన్ ఉపాధ్యక్షుడు. ఇర్రికోటిరెడ్డి ,క్లస్టర్ ఇన్చార్జి ఇర్రి శ్రీనివాస్ రెడ్డి ,మైనార్టీ సెల్ అధ్యక్షుడు కావేరి రసూల్, పాలపర్తి రాము, డీలర్ గంధం హరిబాబు ,మాజీ డీలర్ పాలపర్తి మస్తాన్రావు ,కోల రామారావు ,దారా మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**2025 మార్చిలో జరిగిన కొండపిలోని ఎం ఎస్ ఆర్ డిగ్రీ కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారు. నగరములోని పివిఆర్ గ్రౌండ్స్ లో జరిగిన స్వర్గీయ మాగుంట సుబ్బరామ రెడ్డి 30 వ వర్ధంతి సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదుగా వీరికి గోల్డ్ మెడల్స్ ప్రశంసా పత్రాలను అందజేశామని ప్రిన్సిపాల్ ఎండ్లూరి స్వామి దాసు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాగుంట అభిమానులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. బీకాం కంప్యూటర్ విభాగంలో

ఫస్ట్ ప్రైస్....బండి భార్గవి...3050/3750

సెకండ్ ప్రైజ్...బండి కుమారి...2948/3750

థర్డ్ ప్రైస్....గుంజి అనిల్ కుమార్...2850/3750

# బోర్డు అనుమతి మేరకే పొగాకు సాగు చేయాలి.. ఏఎస్ శివకుమార్

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**26 వ పొగాకు వేలం కేంద్రం బోర్డు లో పొగాకు పంట నియంత్రణ పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో 26 వ పొగాకు బోర్డ్ వేలం నిర్వహణ అధికారి వి. శివకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయం గా వాతావరణ పరిస్థితులు ఉన్నాయి కారణంగా పొగాకు పండించే బ్రిజిల్, చైనా, జింబంబే మొదలగు దేశాలలో పొగాకు ఉత్పత్తి అధికంగా ఉన్నదని చెప్పారు. ఈ సంవత్సరం పొగాకు ధరలలో హెచ్చు తగ్గులు ఉండవచ్చును అని రైతులకు తెలియచేశారు. అందువల్ల రైతులు ఎవ్వరూ అధిక ధరలకు బ్యారన్ లను, పొలాలను కౌలుకి తీసుకొని పొగాకు పంటను సాగు చేసి నష్టపోవద్దని తెలియజేశారు ఈ సంవత్సరం పొగాకు పంట ధరలు అంత ఆశాజనకంగా ఉండకపోవచ్చునని

మంచి గ్రేడు పొగాకు పండనట్లు అయితే రైతులు మరింత ఇబ్బంది పడవలసి వస్తుందని తెలియచేశారు. పొగాకులో పొటాసియం వినియోగం పెంచడం వల్ల కొంత హై గ్రేడు పొగాకు దిగుబడి సాధించవచ్చు అని పొగాకు మండేల మీద ఎక్కవ కాలం చెడిపోకుండా ఉండే సామర్థ్యం పెరుగుతుందని తెలియజేశారు. రైతు సోదరులు పోగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పొగాకు



పండించాలనికోరారు. ఈ కార్యక్రమం లో పొగాకు బోర్డు క్షేత్ర స్థాయి అధికారి అశోక్ రాజ్ ఐటీసీ కంపెన్ ప్రతినిధి జి.వెంకటేష్ , జిపిఐ కంపెనీ ప్రతినిధి షేక్. అలీ ,రైతులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మానం గురవయ్యా కు సంతాపం ప్రకటించిన, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, దారపనేని



**పామూరు, డిసెంబర్ 1, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మానం గురవయ్య (70) సోమవారం మృతి పట్ల కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి గత 50 సంవత్సరాలుగా అత్యంత సన్నిహితులైన మానం గురవయ్య లేని లోటు తీర్చలేనిది అన్నారు.నా తండ్రి, నా తల్లి, నేను సర్పంచులుగా గెలుపునకు విశేష కృషి చేసిన మానం గురవయ్య రుణం తీర్చుకోలేనిది అని దారపనేని చంద్రశేఖర్ మానసిక ఆవేదన వ్యక్తం చేశారు. పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఎంపీటీసీ బోట్ల నాగార్జున, మాజీ ఎంపీటీసీలు చెనికల పెదమాల కొండయ్య, వెంగమ్మ, డబ్బు కొట్టు ఆది లక్ష్మమ్మ, మాజీ సర్పంచులు దారపనేని భూమమ్మా, జనార్దన్ రావు, నక్కల గండి నీడి సంఘం మాజీ చైర్మన్ అద్దంకి మాల్యాద్రి, మాజీ ఉపసర్పంచ్ అద్దంకి బాల నాగయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, తాళ్లూరి రామయ్య, మానం మల్లికార్జునరావు, అండ్ బ్రదర్స్ , బొడ్డు సుధాకర్ అండ్ బ్రదర్స్, మక్కా నాగరాజు, మానం వెంగళరావు, మానం కొండలరావు, చెనికల వెంగళరావు తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# స్వర్గీయ ఎమ్మెస్సార్ సేవలు అభినందనీయం..

## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** ఒంగోలు పార్లమెంటు సభ్యులు, కీర్తిశేషులు మాగుంట సుబ్బరామిరెడ్డి 30వ వర్ధంతి కార్యక్రమాన్ని నగరములోని పివిఆర్ గ్రౌండ్స్ లో సోమవారం నిర్వహించారు. జిల్లాలోని మంత్రులుడోలాబాల వీరాంజనేయ స్వామి గొట్టిపాటి రవికుమార్ సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఇంటూరి నాగేశ్వరరావు హాజరై సుబ్బరామిరెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను ఇంటర్మీడియట్ చదువుకునే రోజుల్లోనే, మాగుంట సుబ్బరామిరెడ్డి కందుకూరు ప్రాంతంలో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను దగ్గరగా చూశానని అన్నారు. ఆ రోజుల్లో కందుకూరు పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేదని, సుబ్బరామిరెడ్డి సొంత నిధులతో ఎన్నో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించారని గుర్తు చేసుకున్నారు. కందుకూరు ప్రజలు ఇప్పటికీ సుబ్బరామిరెడ్డి మంచితనాన్ని చెప్పుకుంటూనే ఉన్నారని అన్నారు. కందుకూరు పట్టణంతో పాటు మండల కేంద్రాల్లో కాలేజీలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. సింగరాయకొండ చుట్టుపక్కల ఏర్పాటు చేసిన పరిశ్రమల ద్వారా కందుకూరు ప్రాంతంలో ఎంతోమందికి ఉపాధి కలిగిందని



తెలిపారు. సుబ్బరామిరెడ్డి ఆశయాలను ప్రస్తుత ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కొనసాగిస్తున్నారని, ప్రకాశం జిల్లా అంటేనే మాగుంట కుటుంబం అన్నట్లుగా ఉంటుందని వ్యాఖ్యానించారు.

# సాగు.. జాగు..దుక్కిదున్ని ఖాళీగా ఉన్న భూమి




ఒంగోలు, డిసెంబరు 1 జిల్లాలో జూన్ నుంచి సెప్టెంబరు వరకు ఖరీఫ్.. అక్టోబరు నుంచి డిసెంబర్ వరకు రబీ సీజన్‌గా పరిగణిస్తారు. కొన్ని ప్రాంతాల్లో ఆలస్యంగా కొంతమేర విస్తీర్ణంలో జనవరిలో కూడా పైర్లు వేస్తుంటారు. రబీకి సంబంధించి అక్టోబరు, నవంబరు నెలల్లోనే ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేస్తారు. జిల్లాలో వ్యవసాయశాఖ పరిధిలో రబీ సీజన్‌లో సుమారు లక్షా 43వేల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో 25 రకాల పంటలు వేస్తారు. అందులో శనగ, పొగాకు, వరి, మినుము ప్రధానమైనవి. అలసంద, మొక్కజొన్న వంటివి ఒక మోస్తరుగా వేస్తారు. మొత్తం విస్తీర్ణంలో ఇంచుమించు మూడోవంతు శనగ సాగు చేస్తారు. మరో 22శాతం విస్తీర్ణంలో పొగాకు, 13శాతం విస్తీర్ణంలో వరి, సుమారు 18శాతానికిపైగా విస్తీర్ణంలో మినుము వేస్తారు. అలా ఈ నాలుగు పంటలే దాదాపు రబీ సాగులో 85శాతం వరకు ఉంటాయి. వీటన్నింటినీ అక్టోబరు ఆరంభం నుంచే విస్తారంగా సాగు చేస్తుంటారు. దాదాపు మూడొంతుల విస్తీర్ణంలో ఈ సమయానికి పంటలు సాగవుతాయి.

**ఈ ఏడాది 28,605 హెక్టార్లలోనే సాగు**

ఈ ఏడాది పరిస్థితి పూర్తిభిన్నంగా కనిపిస్తోంది. మొత్తం లక్షా 43వేల హెక్టార్ల రబీ సాధారణ విస్తీర్ణంలో ఇప్పటి వరకు కేవలం 28,605 హెక్టార్లలోనే పైర్లు సాగైనట్లు వ్యవసాయశాఖ అధికారుల సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. అంటే రబీ సీజన్ ప్రారంభమై రెండు మాసాలు గడిచినా సాధారణ సాగు విస్తీర్ణంలో కేవలం 19.94శాతంలో మాత్రమే రైతులు పంటలు వేశారు. శనగ సాధారణ విస్తీర్ణం 44వేల హెక్టార్లు కాగా ఇప్పటి వరకు 6,400 హెక్టార్లలో మాత్రమే విత్తనం పడింది. 26,341 హెక్టార్లలో సాగు చేయాల్సిన మినుము 3,539 హెక్టార్లలో, 19,144హెక్టార్లలో వరి సాధారణ విస్తీర్ణానికి 4,280 హెక్టార్లు, 29,345 హెక్టార్లలో పొగాకు పంట 4,271 హెక్టార్లలో వేశారు. 3,786 హెక్టార్లలో అలసంద, 4,574 హెక్టార్లలో మొక్కజొన్న, మరో 1,300 హెక్టార్లలో జొన్న వేసినట్లు సమాచారం. అలా మొత్తంగా సాధారణ విస్తీర్ణంలో 20శాతం లోపుగానే ఇప్పటి వరకు పంటలు సాగయ్యాయి.

**ప్రకృతి ప్రతికూలత**

సెప్టెంబరులో మంచి వర్షాలు కురిస్తే దుక్కులు దున్ని అక్టోబరు ఆరంభం నుంచి విస్తారంగా రైతులు రబీ పైర్లు సాగు చేస్తారు. అయితే ఈ ఏడాది సెప్టెంబరులో సాధారణ వర్షం మాత్రమే కురిసింది. రబీ ఆరంభమైన అక్టోబరు తొలిపక్షం అంతా బెట్టవాతావరణం నెలకొంది. దీంతో దుక్కులు దున్నిన రైతులు వర్షం కోసం ఎదురుచూడాల్సి వచ్చి సీజన్ ఆరంభంలో పెద్దగా సాగు చేయలేకపోయారు. అక్టోబరు ఆఖరులో జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిశాయి. తొలుత రెండు, మూడు రోజులు సాధారణ.. తర్వాత మొంథా తుఫాన్‌తో భారీ వర్షాలు ముంచెత్తాయి. తుఫాన్ ప్రభావ సమయంలోనే కాక అనంతరం పదిరోజుల వరకు చాలాచోట్ల పొలంలోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.

# ఎన్టీఆర్ పెన్షన్ అవ్వ తాతల వరం...

**షేక్ హాజీ గౌస్ (టిడిపి మండల ప్రధాన కార్యదర్శి)**



**పామూరు, డిసెంబర్ 1, క్రైం కౌంటర్** ఎన్టీఆర్ పెన్షన్ 4000 రూపాయలు ఇవ్వటం అవ్వ తాతలకు వరమని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్ అన్నారు.కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి ఆదేశాల తో పామూరు లో బూత్ నెంబర్ 267 లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదు నుటీడీపీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ హజిగౌస్ పంపిణీ చేశారు.. ఈకార్యక్రమంలో పాల్గొన్న బూత్ కో కన్వీనర్ షేక్ షాబిరా. సత్తార్. సచివాలయ సిబ్బంది సమీనా. లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**మండలం తుమ్మలపెంటలోని పంచాయతీ పరిధిలోని కొత్త సత్రం గ్రామం భక్తి పరవశంతో నిండిపోయింది.వర్షం కురుస్తున్నా గ్రామం మొత్తం ఒక్క భక్తి తరంగంలా మారింది. ఈ పవిత్ర వాతావరణంలో జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి మహా అంబలం పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై భక్తుల మధ్య ఆధ్యాత్మిక శోభను మరింతగా పెంచారు.

వర్షాన్ని సైతం లెక్కచేయని ఎమ్మెల్యే

హైదరాబాద్ నుండి నేరుగా కొత్త సత్రం గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే, జోరు వానలోనే గ్రామ పెద్దలు, భక్తులతో కలిసి అయ్యప్ప స్వామివారి పాదసన్నిధిని దర్శించుకున్నారు. పూజల్లో పాల్గొంటూ శరణు ఘోషల వెంట భక్తి తరంగాలు అల్లుకున్నాయి.స్వామివారి కృప కావలి నియోజకవర్గ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలి%ॆ% ఆరోగ్యం, ఆనందం, శాంతి నిండాలి" అని స్వామివారి వద్ద కోరుకున్న ఆయన భక్తులతో కలిసి శోభాయమానమైన కార్యక్రమాన్ని ఆస్వాదించారు.

18 ఏళ్ల భక్తి సంప్రదాయానికి ఎమ్మెల్యే అభినందనలు

కొత్త సత్రం గ్రామంలో గత 18 సంవత్సరాలుగా అయ్యప్ప మహా అంబలం పడిపూజను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న యాల్లం తాతయ్య గురుస్వామిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

"ఈ సాధనా%ॆ% ఈ సేవా%ॆ% ఈ సంప్రదాయం గ్రామానికి మాత్రమే కాదు, మొత్తం మండలానికి ఆదర్శం" అని ప్రశంసించారు.

భక్తుల సమూహం%ॆ% శరణు ఘోషల సందడి

కొత్త సత్రం గ్రామ రహదారులన్నీ వర్షపు నీటితో నిండినా, భక్తుల హృదయాలు మాత్రం భక్తి వెలుగులతో నిండిపోయాయి.



"స్వామియే శరణం అయ్యప్పా" నినాదాలతో గాలి మార్మోగింది.

భక్తులు, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని ఘనంగా ఆహ్వానించి, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పాల్గొనడంతో కార్యక్రమానికి మరింత గౌరవం, ఆధ్యాత్మికత పెరిగిందని భక్తులు

అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో గ్రామ నాయకులు కాటం చిట్టిబాబు,యాల్లం శీను,కాటం రవీంద్ర,టిడిపి సీనియర్ నాయకులు సోమయ్య రమణ, తుమ్మలపెట్ట గ్రామ కమిటీ అధ్యక్షులు వాయిల మస్తాన్, గ్రామస్తులు, పెద్దలు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

# అన్నదాత వర్రీ

**పలుచోట్ల మోస్తరు వర్షం, తడిసిన వరి పనలు**

**రెండు రోజులపాటు వర్షాలు కురిస్తాయన్న హెచ్చరికలతో రైతులు ఆందోళన**

**చేతికందాల్సిన పంట నీటిపాలవుతుందని బెంగ**

**వరి కోతలు వాయిదా వేసుకోవాలని అధికారుల సూచన**



నైరుతి బంగాళాఖాతంలో నెలకొన్న 'దిత్వా' తుఫాన్ తీవ్ర వాయుగుండంగా బలహీనపడినప్పటికీ, రానున్న రెండు రోజులు వర్షాల కురుస్తాయన్న వాతావరణ శాఖ సమాచారంతో వరి రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఈ వారంలో పంట కోయాలకున్న వారితోపాటు గత రెండు, మూడు రోజుల్లో వరి కోతలు పూర్తయి, కుప్పలు వేయని రైతులు దిగాలు పడుతున్నారు. కాగా ఆదివారం రాత్రి, సోమవారం పగలు జిల్లాలోని పలు మండలాల్లో చిరుజల్లులు పడ్డాయి. అక్కడక్కడా మోస్తరు వర్షం కురిసింది. దీంతో కుప్పలు వేయని పొలాల్లో వరి పనలు తడిసిపోయాయి. తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిస్తే తీవ్రంగా నష్టపోతాయని వాపోతున్నారు.

వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 54,465 హెక్టార్లలో వరి సాగు చేశారు. ఇంతవరకు 4,632 హెక్టార్లలో వరి కోతలు పూర్తయ్యాయి. మిగిలిన చోట్ల గింజ గట్టిపడడం లేదా కోత దశకు చేరాయి. ఇటువంటి తరుణంలో బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా ఆదివారం రాత్రి నుంచే జిల్లాలో వాతావరణం మారిపోయింది. అనకాపల్లి, చోడవరం, కశింకోట, మునగపాక, బుచ్చెయ్యపేట మండలాల్లో తేలికపాటి జల్లులు పడ్డాయి. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ముసురు వాతావరణం నెలకొంది. సబ్బవరం, రావికమతం, దేవరాపల్లి, నక్కపల్లి, పాయకరావుపేట, కె.కోటపాడు, ఎలమంచిలి, చోడవరం, బుచ్చెయ్యపేట, మాడుగుల, చీడికాడ, గొలుగొండ మండలాల్లో ఆకాశంలో మబ్బులు కమ్ముకొని తేలికపాటి జల్లులు కురిశాయి. నర్సీపట్నం, గొలుగొండ, మాకవరపాలెం, కోటవురట్ల, నాతవరం మండలాల్లో ఆకాశం మేఘావృతమైంది. గొలుగొండ మండలంలో సుమారు 50 ఎకరాల్లో వరి పనలు తడిసిపోయాయి. వర్షం మరింత పెరిగితే పనలు నీటమునిగి, ధాన్యం మొలకెత్తి రంగు మారుతుందని రైతులు ఆవేదనతో చెబుతున్నారు. తుఫాన్ బలహీనపడినప్పటికీ రాగల 48 గంటల్లో ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ చేసిన ప్రకటనతో వరి రైతుల కంటిమీద కునుకు లేదు. ఈదురు గాలులు వీచి, భారీ వర్షాలు కురిస్తే పంట నేలవాలి, గింజ మొలకెత్తే ప్రమాదం వుంది.

తుఫాన్ కారణంగా రాగల రెండు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం వున్నందునరైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలని వ్యవసాయ శాఖ నర్సీపట్నం డివిజన్ ఏడీ శ్రీదేవి సూచించారు. ఆమె సోమవారం కొండెంపూడి కేవీకే ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ ఎన్.రాజ్‌కుమార్, మరో శాస్త్రవేత్త సౌజన్యతో కలసి మండలంలోని కొమిర, చినపాచిల, మత్స్యపురం, రావికమతం గ్రామాల్లో వరి పొలాలను పరిశీలించారు. ఇప్పటికే వరి కోతలు పూర్తి చేసి, కుప్పలు వేయని రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని అన్నారు. వర్షానికి వరి పనలు తడిస్తే.. లీటరు నీటికి వంద గ్రాముల చొప్పున ఉప్పు కలిపి, వరి పనలపై పిచికారీచేయాలని, దీనివల్ల ధాన్యం మొలకెత్తకుండా, రంగు మారకుండా వుంటుందని చెప్పారు. వరి పనలు నీట మునగకుండా మెరక ప్రదేశానికి చేర్చుకోవాలని సూచించారు.

# శ్రీకాకుళం తీరాన బెంగాలీ మాట్లాడుతూ తిరుగుతున్న అజ్ఞాత వ్యక్తులు..



ఎక్కడ బంగ్లాదేశ్, ఎక్కడ శ్రీకాకుళం జిల్లా? బంగ్లాదేశ్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా తీరానికి రావాలి అంటే మధ్యలో భారత్‌లోని పశ్చిమ బెంగాల్, ఒరిస్సా రాష్ట్రాలను దాటుకుని రావాల్సి ఉంటుంది. కానీ ఎలా వచ్చిందో ఏమో కానీ శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం మూసవానిపేట సమీపానికి సముద్రంలో బంగ్లాదేశీయుల పడవ కొట్టుకు వచ్చింది. అందులో మొత్తం 13 మంది బంగ్లాదేశీయులు ఉన్నారు. మూసవానిపేటకు కేవలం రెండు నాటికన్ మైళ్ళు దూరంలో వారి పడవ లంగరు వేసి ఉంది. అయితే అటుగా సముద్రంలో వేటకు వెళ్లిన స్థానిక మత్స్యకారులకు ఆ పడవ కొత్తగా కనిపించింది. గతంలో ఎప్పుడూ వాళు ళ ఆ పడవను చూడలేదు. పైగా పడవలో ఉన్న మనుషులను కూడా వారు ఎప్పుడూ చూడలేదు.

వారంతా కొత్తవారు. దీంతో అనుమానం వచ్చిన స్థానిక మత్స్యకారులు వెంటనే మెరైన్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో మూడు బోట్లతో సముద్రంలోకి వెళ్లిన మెరైన్ పోలీసులు బంగ్లాదేశీయులని పట్టుకున్నారు. స్థానిక మత్స్యకారుల సహకారంతో వారిని ఒడ్డుకు తీసుకువచ్చారు. అయితే వారు ఎవరు? ఎక్కడ నుంచి వచ్చారు.? పడవను ఎందుకు అక్కడ లంగరు వేసారు? వంటి విషయాలను పోలీసులు తెలుసుకునే ప్రయత్నం చేసినప్పటికీ పట్టుబడిన బాంగ్లాదేశీయులు ఆకలితో నీరసంగా ఉండటం, భయంతో వారు ఎక్కువగా మాట్లాడే పరిస్థితిలో కూడా లేరు. బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. తీరానికి చేరాక చలి కారణంగా వణికిపోతున్న బంగ్లాదేశీయుల పరిస్థితి చూసి స్థానికులు వారికి చలి మంటలు వేసి, వేడివేడిగా టీ, బిస్కెట్స్ ఇచ్చారు.తర్వాత వంటలు చేసి కడుపు నిండా భోజనం పెట్టీ వారి ఆకలి తీర్చారు. పట్టుబడిన 13 మంది బంగ్లాదేశీయులను కళింగపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. వారిని పోలీసులు ప్రశ్నించగా తామంతా బంగ్లాదేసియులమని, సముద్రంలో వేట చేస్తూ తెలియక శ్రీకాకుళం జిల్లా తీరానికి తమ పడవ కొట్టుకువచ్చిందని వారు తెలిపారు. 20రోజుల కిందట బంగ్లాదేశ్ నుంచి బయలుదేరగా.. దారి తప్పి భారత్ జలాల్లోకి ప్రవేశించామని వారు తెలిపారు. గత ఐదు రోజులుగా పడవలో ఇంధనం, తాము తెచ్చుకున్న ఆహార దినుసులు అయిపోవటంతో ఎటు వెళ్ళాలో తెలియక పడవని అక్కడ లంగరు వేసి ఉన్నామని వారు తెలిపారు. అయితే అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించటం వల్ల వారిని అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరు పరుస్తామని మెరైన్ సీఐ చెబుతున్నారు. ఇదిలా ఉంటే అసలు దేశ సరిహద్దుకు దాటి బెంగాల్ ,ఒరిస్సా రెండు రాష్ట్రాలలను దాటుకొని వస్తె నిఘా వ్యవస్థ ఏమి చేస్తుందని కొందరు ప్రశ్నిస్తున్నారు.

# ఇంటింటికీ వెళ్లి... యోగక్షేమాలు విచారించి

**లబ్ధిదారులను కలిసి సామాజిక పింఛన్‌ల అందజేత**

**ఉదయం 10 గంటలకే 75శాతం పంపిణీ**

**శివపురంలో పాల్గొన్న మంత్రి స్వామి**

**పలుచోట్ల శాసనసభ్యులు, ముఖ్యనేతలు, అధికారులు హాజరు**

ఒంగోలు, డిసెంబరు 1 : జిల్లావ్యాప్తంగా సోమ వారం సామాజిక పింఛన్‌ల పంపిణీ కోలాహలంగా సాగింది. తుఫాన్ వాతావరణంతో చలిగాలులు, చిరుజల్లులు ఉన్నప్పటికీ ఉదయం ఏడు గంటలకే క్షేత్రస్థాయి సిబ్బంది, వారికి తోడు టీడీపీ శ్రేణులు పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. ఉ దయం పది గంటలలోపే జిల్లాలోని లబ్ధిదారులలో 75శాతం మందికి పింఛన్ సొమ్మును అందించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెలా ఒకటో తేదీన 'పేదల సేవ'లో పేరుతో పింఛన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్న విషయం విదితమే. అలాగే సోమవారం జిల్లా వ్యాప్తంగా పింఛన్‌లు పంపిణీ చేపట్టారు. జిల్లాకు ఈనెలకు సంబంధించి 2,33,200 మంది లబ్ధిదారులకు రూ.124.71 కోట్ల సామాజిక పింఛన్‌లు మంజూరయ్యాయి. అందులో 345మంది కొత్తవారు ఉన్నారు. పింఛన్‌లు తీసుకుంటూ మరణించిన వారి భార్యలకు తదుపరి నెలలో ఆటోమెటిక్‌గా పింఛన్ ఇచ్చేలా ప్రభు త్వం చర్యలు తీసుకోవడంతో అలా 345 మంది కొత్త వారు చేరారు. మధ్యాహ్నం మూడు గంటలకు 90శా తం మందికి నగదు పంపిణీ చేశారు. మిగిలిన వారికి సాయంత్రం అందించారు. అందుబాటులో లేని కొద్ది మందికి తర్వాత ఇస్తారని అధికారులు తెలియజేశారు.

ఉత్సాహంగా పాల్గొన్న నేతలు

ప్రభుత్వ ఆదేశాలతో ఎక్కడికక్కడ ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, వివిధ స్థాయిల్లోని అధికారులు, సిబ్బంది పింఛన్‌ల పంపిణీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లాకు చెందిన మంత్రి డాక్టర్ స్వామి తన నియోజకవర్గమైన



కొండపిలోని టంగుటూరు మండలం శివాపురం గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను పలుకరించి వారి యోగక్షేమాలను కనుక్కొని పింఛన్‌లు అందజేశారు. అదే నియోజకవర్గంలోని జరుగుమల్లి మండలం వావిలేటిపాడులో మార్కెటింగ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పంపిణీ చేశారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నగరంలోని 12వ డివిజన్‌లో పంపిణీ చేయగా టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒడా చైర్మన్ షేక్ రియాజ్, నగర మేయర్ గంగాడ సుజాత తదితరులు పాల్గొన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి పట్టణంలోని ఏడో వార్డులో ఇంటింటికీ వెళ్లి పింఛన్ సొమ్మును అందజేశారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి కంభం మండలం లింగోజిపల్లిలో పాల్గొన్నారు. టీడీపీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు గంగపాలెంలో పంపిణీ చేయగా, టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తాళ్లూరు మండలం కొర్రపాటివారిపాలెంలో పింఛన్‌లను అందజేశారు. దర్శి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు.

# సినిమా



## రెబల్ స్టార్ ప్రభాస్‌కు లిప్ లాక్ ఇచ్చిన హీరోయిన్స్ వీరే..

రెబల్ స్టార్ ప్రభాస్ గురించి, ఆయన క్రేజ్ గురించి, ఫాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్టార్?గా గుర్తింపు సంపాదించుకున్నారు. ఈ మూవీతో సౌత్ లోనే కాకుండా.. నార్త్ లో విపరీతమైన ఫాలోయింగ్ ఏర్పడింది. ప్రభాస్ మూవీస్ కోసం దేశవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ప్రస్తుతం బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు డార్లింగ్. ఇప్పటికే అన్ని పనులు కంప్లీట్ చేసుకున్న రాజాసాబ్ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా హారర్ నేపథ్యంలో తెరకెక్కుతుంది. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ప్రభాస్ కు సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.ఈశ్వర్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు రెబల్ స్టార్ ప్రభాస్.. ఆ తర్వాత వర్షం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఆ తర్వాత బుజ్జిగాడు, ఛత్రపతి, డార్లింగ్, మిస్టర్ ఫర్ఫెక్ట్, మిర్చి చిత్రాలతో హిట్స్ అందుకున్న యంగ్ రెబల్ స్టార్ జక్కన్న తెరకెక్కించిన బాహుబలి, బాహుబలి 2 సినిమాతో పాన్ ఇండియా స్టార్ డమ్ అందుకున్నారు. అయితే ప్రభాస్ బయట చాలా తక్కువగా మాట్లాడుతుంటాడు. అలాగే తన సినిమాల్లో హీరోయిన్లతో ఎక్కువగా రొమాన్స్, లిప్ లాక్ సీన్స్ చేయడానికి ఎక్కువగా ఇష్టపడడు.కానీ ప్రభాస్ సినిమాలో లిప్ లాక్ సీన్స్ కూడా ఉన్నాయి. ప్రభాస్ లిప్ లాక్ ఇచ్చిన ఆ హీరోయిన్స్ ఎవరో తెలుసా.? ఆ అందాల భామలు ఎవరో కాదు అనుష్క, శ్రద్ధా కపూర్, పూజా హెగ్డే. ప్రభాస్, అనుష్క కాంబోలో బిల్లా, మిర్చి, బాహుబలి మూవీస్ వచ్చాయి. బిల్లా సినిమాలో ఓ సీన్ లో లిప్ లాక్ ఉంటుంది. ఆ తర్వాత బాహుబలి 2లో పడవలో ప్రయాణంలో వచ్చే హంసనావా పాటలో లిప్ లాక్ సీన్ ఉంది. ఆతర్వాత ప్రభాస్ నటించిన సాహో సినిమాలో ప్రభాస్ ,శ్రద్ధా కపూర్ లిప్ కిస్ సీన్ ఉంటుంది. అలాగే రాధేశ్యామ్ సినిమాలోనూ పూజా హెగ్డేతో లిప్ లాక్ సీన్ ఉంది. ఇలా ముగ్గురు హీరోయిన్స్ తో బీప్రభాస్ లిప్ లాక్ సీన్స్ చేశారు. ప్రస్తుతం ప్రభాస్ రాజా సాబ్ సినిమాతోపాటు.. సందీప్ రెడ్డి వంగ డైరెక్షన్ లో స్పిరిట్ అనే సినిమా చేస్తున్నాడు. అలాగే సలార్ 2, హనురాఘవాపుడి సినిమా, కల్కి 2 లైనప్ చేశారు.





## చలికాలంలో రోజు రెండు ఇవి తిన్నారంటే.

ప్రస్తుతం ఉన్న బీజీ లైఫ్ కారణంగా ప్రజలు సరైన ఆహారం, నిద్రకు దూరమవుతున్నారు. దీంతో వయసుతో సంబంధం లేకుండా ప్రజలు అనేక తీవ్రమైన వ్యాధుల బారినపడుతున్నారు. చిన్న వయసులోనే బీపీ, షుగర్, అధిక బరువు వంటి సమస్యలు ఎక్కువగా వేధిస్తున్నాయి. అంతేకాదు%ొ%ఇప్పుడు అంతా గుండె సమస్యలతో బాధపడే వారి సంఖ్య పెరుగుతూ వస్తుంది. అందరిలోనూ గుండె సమస్యలు విపరీతంగా పెరుగుతున్నాయి. చలికాలం అయితే ఈ సమస్యల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంచుకోవడానికి చాలామంది ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. అయినప్పటికీ ఫలితాలు పొందలేకపోతున్నారు. నిజానికి గుండె ఆరోగ్యాన్ని పెంచేందుకు కొన్ని రకాల ఆహారాలు క్రియాశీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ చూద్దాం..గుండెను శక్తివంతంగా తయారు చేసేందుకు వెల్లుల్లి రెబ్బలు ఎంతగానో సహాయపడతాయి. రోజుకు రెండు ఉదయాన్నే వెల్లుల్లి రెబ్బలను తినడం వల్ల ఎన్నో రకాల అద్భుతమైన ఫలితాలు పొందుతారు. ముఖ్యంగా వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ (%ూశ్రీశ్రీఱషఱఅ%) అనే సమ్మేళనం చెడు కొవ్వును కరిగించేందుకు ఎంతగానో సహాయపడుతుంది.

వెల్లుల్లి రెబ్బలు శరీరంలో మంచి కొవ్వును పెంచేందుకు క్రియాశీలక పాత్ర పోషిస్తాయి. చెడు కొవ్వు తొలగిపోయి మంచి కొవ్వు పెరగడం కారణంగా గుండె శక్తివంతంగా తయారవుతుంది. అలాగే వెల్లుల్లి రెబ్బలు రక్తపోటును నియంత్రించే అద్భుతమైన గుణాలుంటాయి. దీనివల్ల పూర్తిగా రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.



## చలికాలంలో రోజూ 5 ఎండుద్రాక్షలు తింటే

శీతాకాలంలో, చల్లటి ఉష్ణోగ్రతలు, తగ్గిన సూర్యరశ్మి రోజువారీ కార్యకలాపాలలో మార్పుల కారణంగా సమతుల్య పోషణను నిర్వహించడం చాలా అవసరం. నానబెట్టిన ఎండుద్రాక్ష లేదా కిస్‌మిస్‌ను ప్రతిరోజూ తీసుకోవాలని సాంప్రదాయ పద్ధతులు ప్రోత్సహిస్తాయి, దీనికి ఆధునిక పోషకాహార శాస్త్రం మద్దతు ఇస్తుంది. నానబెట్టిన ఎండుద్రాక్షలో ఫైబర్, అవసరమైన ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు మరియు సహజ చక్కెరలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శక్తి స్థాయిలు, జీర్ణక్రియ మరియు రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి మద్దతు ఇచ్చే పోషకాలను అందిస్తాయి.

నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వలన కలిగే ప్రయోజనాలు

నానబెట్టిన ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చల్లటి నెలల్లో అనేక ప్రయోజనాలు లభిస్తాయని 'న్యూట్రియంట్స్'లో ప్రచురించబడిన శాస్త్రీయ పరిశోధనలు సూచిస్తున్నాయి.

1. జీర్ణక్రియ జీవక్రియ సమతుల్యత

ఎండుద్రాక్షలో అధిక మొత్తంలో డైటరీ ఫైబర్ ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన ప్రేగు పనితీరును ప్రోత్సహిస్తుంది. తయారీ సమయంలో నీటిని గ్రహించే నానబెట్టిన ఎండుద్రాక్ష, మృదువుగా మరియు జీర్ణం చేసుకోవడానికి సులభంగా మారుతుంది. దీంతో పోషకాలు మరింత సమర్థవంతంగా గ్రహించబడతాయి. ఎండుద్రాక్షలోని కరిగే ఫైబర్ సహజ చక్కెరలు శక్తిని స్థిరంగా విడుదల చేస్తాయి. శీతాకాలంలో మనం ఎక్కువ భోజనం చేసినప్పుడు, ఈ లక్షణం జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

2. ఎముకలు రక్త ప్రసరణకు ఖనిజ మద్దతు

శీతాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కీలకమైన ఖనిజాలు ఎండుద్రాక్షలో పుష్కలంగా ఉన్నాయి.

ఐరన్ (ఇనుము): ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తికి రక్తంలో ఆక్సిజన్ రవాణాకు అవసరం, ఇది శక్తిని నిలబెట్టడానికి అలసటను తగ్గించడానికి సహాయపడుతుంది.

కాల్షియం బోరాన్: ఇవి ఎముకల ఆరోగ్యానికి ముఖ్యమైనవి. బోరాన్ కాల్షియం శోషణ మరియు వినియోగానికి తోడ్పడుతుంది.

నానబెట్టిన ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవడం ఈ ఖనిజాలకు సహజ వనరుగా పనిచేస్తుంది, ఎముకల సాంద్రతకు, కీళ్ల పనితీరుకు మొత్తం రక్త ప్రసరణ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది.

3. రోగనిరోధక శక్తి ఆక్సీకరణ ఒత్తిడికి యాంటీఆక్సిడెంట్లు

ఎండుద్రాక్షలో ఫినోలిక్ పాలీఫెనోలిక్ సమ్మేళనాలు ఉంటాయి, ఇవి యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి, శరీరానికి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడానికి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడతాయి. చల్లటి వాతావరణం, తక్కువ సూర్యరశ్మి వలన రోగనిరోధక వ్యవస్థ సవాలు చేయబడుతుంది. ఎండుద్రాక్షలోని యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తికి మద్దతు ఇస్తాయి, మంటను తగ్గిస్తాయి చల్లటి నెలల్లో మొత్తం శరీర స్థితిస్థాపకతకు దోహదం చేస్తాయి.

4. గుండె ఆరోగ్యం గ్లైసెమిక్ నియంత్రణ ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవడం గుండె ఆరోగ్యం జీవక్రియ ఆరోగ్యానికి మెరుగుదలలకు దోహదం చేస్తుందని క్లినికల్ ట్రయల్స్ సూచిస్తున్నాయి. ఎండుద్రాక్ష తీసుకోవడం సిస్టోలిక్ రక్తపోటును తగ్గిస్తుందని మరియు తక్కువ-సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. శీతాకాలంలో ఈ గుండె జీవక్రియ ప్రయోజనాలు చాలా ముఖ్యమైనవి.

నానబెట్టిన ఎండుద్రాక్షను ఎలా తీసుకోవాలి? గరిష్ట ప్రయోజనం కోసం, ఎండుద్రాక్షను రాత్రిపూట నీటిలో నానబెట్టాలి. ఇలా చేయడం వలన అవి మృదువుగా మారి జీర్ణశక్తి మెరుగుపడుతుంది.

## కోచ్ గంభీర్ వర్సెస్ విరాట్-రోహిత్..

ఒకవైపు టీమిండియా సౌతాఫ్రికాపై తొలి వన్డే మ్యాచ్‌లో 17 పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విజయం సాధించింది. కానీ మరోవైపు భారత జట్టులో వాతావరణం అస్సలు బాలేదనే వార్తలు కలకలం సృష్టిస్తున్నాయి. మాజీ కెప్టెన్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, కొత్త హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య కమ్యూనికేషన్ గ్యాప్, విభేదాలు ఉన్నాయని పలు నివేదికలు, సీనియర్ క్రీడా జర్నలిస్టులు పేర్కొంటున్నారు. ప్రాక్టీస్‌కు సంబంధించి ఈ ముగ్గురు దిగ్గజాల మధ్య వాగ్వాదం మొదలైందని, ఇది జట్టు వాతావరణాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని వార్తలు వస్తున్నాయి.

టీమిండియా సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో అసంతృప్తిగా ఉన్నారని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ వివాదానికి కారణం ఏమిటంటే.. రాంచీ వన్డేకు ముందు కోహ్లీ, రోహిత్ జట్టుతో కాకుండా విడిగా ప్రాక్టీస్ చేయాలని కోరారట. ఈ విషయం గౌతమ్ గంభీర్‌కు తెలియగానే, "వాళ్లు నా దగ్గరకు వచ్చి మాట్లాడమనండి" అని అన్నట్లు సీనియర్ క్రీడా విలేఖరులు పేర్కొన్నారు. ఒకవేళ ఈ సమాచారం నిజమైతే.. ఇది టీమ్ వాతావరణానికి ఏ మాత్రం మంచిది కాదు. రాంచీ వన్డేలో కోహ్లీ, రోహిత్ అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడిన తర్వాత, గంభీర్ వీడియోలు కూడా వైరల్ అయ్యాయి. ఈ ముగ్గురి మధ్య ఏదో సరిగా లేదని అభిమానులు సోషల్ మీడియాలో ఊహించుకోవడం మొదలుపెట్టారు.

టీమిండియా రాంచీ వన్డే గెలిచిన తర్వాత హోటల్‌లో చోటు చేసుకున్న సంఘటనలు



ఈ విభేదాలకు మరింత బలాన్ని చేకూర్చాయి. జట్టులోని ఆటగాళ్లు అందరూ కలిసి విజయాన్ని కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేసుకుంటుండగా, విరాట్ కోహ్లీ మాత్రం ఆ వేడుకలో పాల్గొనకుండా నేరుగా తన రూమ్‌కు వెళ్లిపోయాడట. అదే సమయంలో కెప్టెన్ రోహిత్ శర్మ, గౌతమ్ గంభీర్ చాలా సేపు సీరియస్ మూడ్‌లో మాట్లాడుకోవడం కనిపించింది. వీరిద్దరి మధ్య అంతా సవ్యంగా లేదనేలా వారి హావభావాలు ఉన్నాయని అక్కడి వర్గాలు చెబుతున్నాయి. ఈ సంఘటనలు జట్టులో అంతర్గతంగా ఏదో సమస్య నడుస్తోందని స్పష్టం చేస్తున్నాయి.

ప్రస్తుతం భారత జట్టు రాంచీ నుంచి రాయ్‌పూర్‌కు చేరుకుంది. ఇక్కడ డిసెంబర్ 3న సౌతాఫ్రికాతో రెండవ వన్డే మ్యాచ్ జరగనుంది. భారత జట్టు వన్డే సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది, తొలి మ్యాచ్‌లో రోహిత్ (57), విరాట్ (135), కేఎల్ రాహుల్ (60) అద్భుత ప్రదర్శన చేశారు. ఆటగాళ్లు మైదానంలో బాగా ఆడుతున్నప్పటికీ, ఈ విభేదాల వార్తల్లో నిజమెంత ఉందో తెలియకపోయినా, ఇలాంటి ఉద్రిక్త వాతావరణం జట్టులోని ఇతర ఆటగాళ్ల ప్రదర్శనపై, మొత్తం టీమ్ పై తీవ్ర ప్రభావం చూపవచ్చు. ఈ సమస్యను టీమ్ మేనేజ్‌మెంట్ ఎంత త్వరగా పరిష్కరిస్తే అంత మంచిది.




## ధోనీ సొంతగడ్డపై విరాట్ విశ్వరూపం సచిన్ రికార్డు బద్దలు

భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ మైదానంలోకి అడుగుపెడితే రికార్డులు బద్దలు కావడం సర్వసాధారణంగా మారింది. ఆదివారం సౌతాఫ్రికాతో రాంచీలో జరిగిన మొదటి వన్డేలో కూడా అదే జరిగింది. కోహ్లీ కేవలం 102 బంతుల్లోనే 100 పరుగులు పూర్తి చేసి, తన వన్డే కెరీర్‌లో 52వ సెంచరీని నమోదు చేశాడు. టీమిండియా స్టార్ క్రికెటర్, కింగ్ కోహ్లీ సూపర్ సెంచరీ సాధించడంతో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి వన్డేలో భారత్ భారీ స్కోరు సాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా రాంచీలో జరుగుతున్న తొలి వన్డేలో దక్షిణాఫ్రికా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా భారీ స్కోరు సాధించింది. విరాట్ కోహ్లీ 120 బంతుల్లో 135తో పాటు రోహిత్ శర్మ, కెప్టెన్ కేఎల్ రాహుల్ అర్ధశతకాలు చేశారు. దీంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 349 పరుగులు చేసింది. విరాట్, రోహిత్ శర్మ, రాహుల్ రాణించటంతో.. దక్షిణాఫ్రికాకు 350 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించినట్లయింది. ఇక.. సుదీర్ఘ ఫార్మాట్‌లో 51 శతకాలతో సచిన్ పేరిట ఉన్న రికార్డును కూడా ఈ మ్యాచ్‌తో కోహ్లీ బ్రేక్ చేశాడు.వన్డేల్లో 52వ సారి మూడంకెల స్కోర్ అందుకొని అంతర్జాతీయ క్రికెట్ ఒక ఫార్మాట్లో అత్యధిక సెంచరీతో చరిత్ర సృష్టించాడు. కోహ్లీ సౌతాఫ్రికా పై ఇప్పటివరకు 6 సెంచరీలు నమోదు చేశాడు. సచిన్ టెండూల్కర్ సౌతాఫ్రికా పై 57 వన్డే మ్యాచ్‌లలో ఐదు సెంచరీలు కొట్టగా, కోహ్లీ కేవలం 32 మ్యాచ్‌లలోనే ఆరు సెంచరీలు కొట్టి, సచిన్ రికార్డును అధిగమించాడు. కోహ్లీ ఈ మ్యాచ్‌లో మరో అరుదైన మైలురాయిని కూడా చేరుకున్నాడు. కోహ్లీ సొంత మైదానంలో వన్డేల్లో అత్యధిక 50-ప్లస్ స్కోర్లు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అంతేకాకుండా, అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లు కలిపి స్వదేశంలో 100 సార్లు 50 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన తొలి భారతీయ ఆటగాడిగా కూడా కోహ్లీ ఘనత సాధించాడు.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com